LVPEI
So that all may see
L V Prasad Eye Institute

పత్రికా ప్రకటన

**మెరుగైన నేత్ర సంరక్షణా సేవలు అందించడానికి చేతులు కలిపిన**

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ & ఎస్ఐఐఎఫ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ లిమిటెడ్**

*ధూళిపాళలోని ఎల్వీపిఇఐ గ్రామీణ నేత్ర సంరక్షణా కేంద్రానికి మద్దతును ఇస్తున్న ఎస్ఐఐఎఫ్ ఐఎఫ్ఎల్*

**ధూళిపాళ/విజయవాడ, నవంబర్ 11, 2022:** ఆంధ్రప్రదేశ్ పల్నాడు జిల్లాలోని ధూళిపాళలో ఉన్న ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ గ్రామీణ ద్వితీయశ్రేణి నేత్ర సంరక్షణా కేంద్రం 'ఎడ్వర్డ్ & సూనా బ్రౌన్ ఐ సెంటర్'ను అభివృద్ధిపరచడానికి ఎస్ఐఐఎఫ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఐఐఎఫ్ ఐఎఫ్ఎల్) తమ సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా మద్దతును ఇస్తున్నారు. వారి మద్దతును కేంద్రంలోని ఆపరేషన్ థియేటర్ మరియు ఔట్ పేషంట్ క్లినిక్లకు ఆఫ్థాల్మిక్ పరికరాల కొనుగోలుకు ఉపయోగించబడుతున్నది.

ప్రస్తుతం ఎల్వీపిఇఐ ధూళిపాళ గ్రామీణ ద్వితీయశ్రేణి నేత్ర సంరక్షణా కేంద్రంలో ప్రతి సంవత్సరం 20,000కు పైగా ఔట్ పేషంట్ పరీక్షలు మరియు 2000 కంటి శస్త్రచికిత్సలు చేయబడుతున్నాయి. ఇందులో 50% కంటే ఎక్కువ రోగులు సంరక్షణా సంక్లిష్టతతో సంబంధంలేకుండా ఉచిత చికిత్స పొందుతున్నారు. "అభివృద్ధిచేసిన సౌకర్యాలతో కేంద్రం వార్షికంగా 2000కు పైగా అదనపు ఔట్ పేషంట్లకు సేవలనందించగల సామర్థ్యాన్ని పెంచుకోగలుగుతుంది. నాణ్యతగల నేత్ర సంరక్షణా సేవను అతి మారుమూల గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నవారితోసహా అందరికీ అందుబాటులోనికి తీసుకువచ్చే మా కృషిలో మాకు మద్దతునిస్తున్నందుకు ఎస్ఐఐఎఫ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ లిమిటెడ్ కు మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము," అన్నారు **డా ప్రశాంత్ గర్గ్, ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ.**

"ఎస్ఐఐఎఫ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ లిమిటెడ్ లో మేము సమాజాల, ముఖ్యంగా గ్రామీణ భారతీయుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడటానికి కట్టుబడి ఉన్నాము. మెరుగైన జీవన నాణ్యతకు మరియు ఆర్థిక అభివృద్ధికి, మంచి కంటిచూపు ఒక అంతర్గత భాగం. ధూళిపాళలోని నేత్ర కేంద్రంలో అభివృద్ధి చేసిన సౌకర్యాలనుంచి మరింతమంది ప్రయోజనం పొందుతారని మేము ఆశిస్తున్నాము. ఈ చొరవలో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థతో భాగస్వామ్యం మాకెంతో సంతోషదాయకం," అన్నారు **శ్రీ ప్రకాష్ రావు, అధ్యక్షులు, ఎస్ఐఐఎఫ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ లిమిటెడ్.**

ఎల్వీపిఇఐకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, ఒడిషా, మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 22 గ్రామీణ ద్వితీయశ్రేణి నేత్ర సంరక్షణా కేంద్రాల వ్యవస్థ ఉన్నది. ఈ కేంద్రాలు కంటివ్యాధుల పూర్తి శ్రేణిని నిర్ధారించగల సంరక్షణను మరియు అంధత్వానికి అత్యంత సాధారణ కారణాలయిన శుక్లం మరియు గ్లకోమాలకు అత్యుత్తమ నాణ్యతగల శస్త్రచికిత్సా

సంరక్షణను అందిస్తున్నాయి. స్థానికంగా బృంద సభ్యులను ఎంపికచేసి, వారికి ఎల్వీపిఇఐ అత్యాధునిక తృతీయశ్రేణి కేంద్రంలో శిక్షణనివ్వడంద్వారా స్థానిక ప్రతిభను ఆకర్షిస్తారుకూడా. ద్వితీయశ్రేణి కేంద్రాలు దృష్టి కేంద్రాలతో (ప్రాథమిక నేత్ర సంరక్షణా కేంద్రాలు) అనుసంధించబడి, ప్రతి కేంద్రం 500,000 జనాభాకు సేవలను అందిస్తుంది. ధూళిపాళ కేంద్రం పలనాడు జిల్లాలోని ఊటుకూరు, బెల్లంకొండ, అచ్చంపేట, రొంపిచెర్ల, కారంపూడి, నకరేకల్లు, పెదకూరపాడు, ఫిరంగీపురం, మాచవరం మరియు దుర్గిలలోని పది దృష్టి కేంద్రాలకు అనుసంధించబడింది. క్లిష్టమైన లేదా ఆధునిక సంరక్షణ అవసరమున్న రోగులను విజయవాడ తాడిగడపలోని ఎల్వీపిఇఐ తృతీయశ్రేణి కేంద్రం – కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణానికి పంపబడతారు.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్వీపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్వీపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్వీపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 260+ కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్వీపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 41 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.

**ఎన్ఐఐఎఫ్ ఐఎఫ్ఎల్:** ఎన్ఐఐఎఫ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎన్ఐఐఎఫ్ ఐఎఫ్ఎల్/ది కంపెనీ) ఎన్బిఎఫ్సి శ్రేణిలో ఒక ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెట్ ఫండుగా స్థాపించబడింది. ఆర్బిఐ మార్గదర్శకాల ప్రకారం ఎన్బిఎఫ్సి ఫార్మాట్ క్రింద ఒక కొత్త ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్సింగ్ ఎంటిటీగా ఎన్ఐఐఎఫ్ ఐఎఫ్ఎల్ (ఆదిలో "ఐడిఎఫ్సి ఇన్ఫ్రా డెట్ ఫండ్ లిమిటెడ్"గా చేర్చుకోబడింది) 2014 మార్చి 7వ తేదీన రూపొందించబడింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2014 సెప్టెంబర్ 22వ తేదీన ఐడిఎఫ్- ఎన్బిఎఫ్సి వ్యాపారం కొనసాగించడానికి కంపెనీకి అనుమతినిచ్చింది. కంపెనీ వ్యాపారాన్ని 2015 జనవరి 16వ తేదీన ప్రారంభించింది. మార్చి 2019లో నేషనల్ ఇన్వెస్ట్మెంట్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (ఎన్ఐఐఎఫ్) ఎస్ఒఎఫ్ కంపెనీలో అత్యధిక ఈక్విటీ వాటాను కొనుగోలు చేసింది. ఆ తరువాత 2019 జులై 11వ తేదీనుంచి కంపెనీ యాజమాన్యంలో మార్పును సూచించేవిధంగా కంపెనీ పేరు ఎన్ఐఐఎఫ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్పుచెందింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కంపెనీకి సరికొత్త సర్టిఫికెట్ ఆఫ్ రిజిస్ట్రేషన్ జారీచేసింది.

మరిన్ని వివరాలకు, దయచేసి https://www.niifiﬂ.in/ సందర్శించండి.